

# రమణీయం

అల్లక కేశవరావు

"సారథిగారూ!

ఒక హితోపదేశం చేస్తూనే, మీ ఉత్తరం నా మనస్సును మరింత బరువెక్కించింది. చూడండి — ఫలితమేమైనా కావచ్చుగాని, అనురాగానికి నోచుకోవడమనేది వ్యక్తులు చేసుకున్న పుణ్యఫలం. ఆ మేరకు మనం అదృష్టవంతులమే. ఇక—ఆశలన్నీ ఫలించాలంటే మనుషులు పెట్టిపుట్టాలి. మనమిద్దరమూ పెట్టిపుట్టనవాళ్ళం కామేమో!

ఎవరికీ కాకుండా ఎటో పారిపోవడం, ఆత్మహత్యలాంటి పిచ్చి ఆలోచనలు కలిగితే కూడా వద్దు. అవి మిమ్మల్నేమాత్రం ఉద్ధరించలేవు. పైగా మీ చరిత్రకు శాశ్వతమైన కళంకం కలిగిస్తాయి. అంతేకాదు. మీ ఆత్మీయులకు అంతులేని ఆవేదన కలిగిస్తాయి. ఆవేశాన్ని అవతలికి నెట్టి ఒక్కక్షణం ఆలోచించండి.

'నాకేం లోటు?' అని వేసిన మీ ప్రశ్నకు జవాబు మీకూ తెలుసు. ఆ లోటు తీర్చేందుకు నేనెటూ పనికిరానని నాకు తెలుసు. ... వాడిగా బ్రతుకుతానన్నారే.... అదేనండీ నాకు కావలసింది. మీరు దర్జాగా.... రాజాలా బ్రతకాలి. జీవితం జీవించడానికే కదండీ!—

ఇకపై ఎప్పుడూ ఉత్తరాలు రాయకండి. నాకూ మీకూ మంచిది. ఇది ఎలా ముగించాలో తెలియడం లేదు.

ఇక్కడేమని రాయాలో స్ఫురించడం లేదు—"

ఉత్తరం చదవడం పూర్తయేసరికి భారంగా ఒక నిట్టూర్పు వెలికుబికింది. ఇదే ఉత్తరాన్ని ఇదివరలో ఎన్నోసార్లు చదువుకున్నాను. గత పదిహేను సంవత్సరాలుగా చదువుకుంటూనే వున్నాను. ఒక అమూల్య సంపదగా దాన్నింతకాలం భద్రపరచుకున్నాను.

రమణి రాసిన ఆ ఉత్తరం.... ఆ నాడు.... నా ఆవేశాన్ని అదుపులో పెట్టింది. సరైన మార్గం చూపించింది. నా భవిష్యత్తును నిర్ణయించింది. ఆనాడే కనక రమణి ఆ ఉత్తరం రాసివుండకపోతే .... ఈ లోకంతో నా సంబంధం ఏ నాడో తీరిపోయేది. కాకపోతే ఆమె రాసినట్టుగానే ఏవో కట్టుకథలు.... నన్ను చెడుగా చిత్రిస్తూ.... కొన్నాళ్ళపాటు వినిపించేవేమో!—

నాకంటే వయసులో ఎంతో చిన్నదైన రమణి, ఈ ప్రపంచాన్ని నాకంటే ఎంతో చక్కగా అర్థం చేసుకున్నది.

అందుకే కాబోలు! ఆడవాళ్లు యిట్టే ఎదిగిపోతారంటారు.

చీకటిని చీల్చుకుంటూ రైలు ముందుకు


సాగుతోంది. అంతకుమించి నా ఆలోచ
స్రవంతి సాగిపోతున్నది.

సుమారుగా ఇరవైయేళ్లక్రితం .... ఉ
పంతులుగా ఆ ఊళ్ళో ప్రవేశించాను నేన
ఆ వూరు చేరేవరకూ-అలాంటి వూళ్ళు కూ
ఉంటాయని నేనెప్పుడూ ఊహించనైనాలేద
అలాంటి ఆ ఊళ్ళో....అంతటి అందమై
అమ్మాయి ఉండే అవకాశముంటుందని కూ
....రమణితో పరిచయమయ్యేవరకూ నా క
పించలేదు.

ఆ గ్రామంలో—

చొరవ చేసుకుని నాతో మొదట స్నేహ
కలిపినవాడు కృష్ణ. కృష్ణ అంటే నాయు
గారబ్బాయి. నాయుడుగారు ఆ చుట్టుపట్ల ప
పన్నెండు గ్రామాలకు మకుటంలేని మహా
రాజు. ఐనా....ఆయన సౌమ్యుడు....సనా
తనుడు. బాగా స్థితిమంతుడు.

కృష్ణ ప్రాథమికవిద్య పూర్తిచేసి అటు వ్యవసాయంలోనూ, ఇటు వ్యవహారంలోనూ తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటున్నాడు. నా ఈడు వాడే ఆ కృష్ణ....ఒకనాటి సాయంకాలం ఓ అమ్మాయిని వెంట తీసుకువచ్చి—ఆమె తన చెల్లెలనీ, ఊరిబడిలోనే చదువు చాలించినా అభిలాషతో తెలుగుసాహిత్యాన్ని చాలవరకూ అధ్యయనం చేసిందనీ, పేరు రమణి అనీ పరిచయం చేశాడు. అంతే!—ఆ వేళావిశేషమేమిటోగాని....ఆ పరిచయమే స్నేహంగా మారి అత్యంత సాన్నిహిత్యం



ఏర్పడింది కొద్దిదినాలలోనే మామధ్య. రమణి ప్రతిదినమూ నా దగ్గరకొచ్చేది. ఏ అరమరికలూలేకుండా సినిమాల నుండి రాజకీయాల దాకా అన్నీ మాట్లాడేది. ఎన్నెన్నో విషయాలు నన్నడుగుతుండేది.

ఆమె దృష్టిలో నేనొక సర్వజ్ఞుడిని.

ఆమెను చూసినప్పుడంతా ముద్దబంతి పువ్వు జ్ఞాపకమొచ్చేది. ఆమె నవ్వితే మల్లెలు విరిసినట్టుండేది.

ఏ రోజైనా....ఏ కారణం చేతనైనా....ఆమె రావడం ఒక్క క్షణం ఆలస్యమైతే చాలు—ఎంతో మథనపడిపోయేవాడిని నేను.

ఆ తరువాత—రమణిని ప్రేమిస్తున్నట్టు తెలుసుకోడానికి నా కెంతో కాలం పట్టలేదు. కాని ఆమె?—

ఆమె అభిప్రాయం తెలుసుకోడమెలా?—

నా అభిప్రాయాన్ని ఆమెకు తెలియ చెయ్యడమెలా?—ఎలా?—

ఈ తపనతోనే మరికొంత కాలం ముందుకు దొర్లిపోయింది.

ఒకనాడు—

ఆ రోజు నాకింకా గుర్తుంది. మామూలుగా నా దగ్గరకు వచ్చిన రమణి బాగా పొద్దుపోయేవరకూ ఉండిపోయింది. మనిషిలో మునుపటి చైతన్యంలేదు. నిర్లిప్తంగా వుంది. యాంత్రికంగా మాట్లాడుతోంది. కారణమడగాలనుకున్నాను. కాని....ఎలా అడగాలి!....అడిగితే ఏమనుకుంటుంది?—ఒకదాన్నంటి మరొకటి. కోటి ఆలోచనలు....

చివరికి తెగించి అడిగేశాను.

"రమణీ! నువ్వెందుకో రోజులా ఈవేళ లేవు"—

"ఔను సారధిగారూ! ఈవేళ రోజులా లేను. ఇకపై ఉండలేను కూడా!—"

వెంటనే సమాధానం చెప్పింది.

"ఏం? ఎందుకని?" — అప్రయత్నంగా అడిగాను.

"చెప్పి ప్రయోజనంలేదు సారధిగారూ! చెప్పినా....ఆర్చనూ తీర్చనూ నా కెవరూ లేరు"—ఒక్క నిముషమాగి రమణే మళ్ళా ప్రారంభించింది.

"చూడండి సారధిగారూ! ఇలాంటి విషయాల్లో ముసుగులో గుద్దులాట మంచిది కాదు. నేనంటే మీరు ఇష్టపడుతున్నారు. ప్రేమిస్తున్నారేమో కూడా కదూ?—ఎంత ఆలోచించినా ఇది అని కారణం తెలియడం

లేదు గాని మీపట్ల నేనూ ఆకర్షితురాలి నయ్యాను. అందుకే-మీరు నాపట్ల మమతలు పెంచుకోడానికి నేనూ పరోక్షంగా చాల వరకూ దోహదంచేశాను. మనిషి తాను ప్రేమించిన వ్యక్తిచేతనే ప్రేమించ బడటం నిజంగా వరం. కాని....కాని....ఆ వరం నాపట్ల శాపమయింది. ఇంతకంటే ఏంకేం చెప్పలేను....చెప్పలేను....ఇక నన్ను గూర్చి ఆలోచించకండి. మరిచిపొండి"—

విసురుగా వెళ్లిపోయింది రమణి.

మర్నాటినుండీ ఆమె నాకు కనిపించ లేదు. కృష్ణకూడా కనిపించడం మానేశాడు. ఎక్కడో కలిసినా ముభావంగా ఉంటున్నాడు.

రెండు మూడు రోజులవరకూ నా పరిస్థితి ఏమిటో నాకు తెలియలేదు.

రమణి .... నా దనుకున్న రమణి.... మరిచిపొమ్మని చెప్పి వెళ్లిపోయింది.

కారణమేమిటి?....ఏమిటి?....

వంచన ... మోసం .... దగా .. కాక ఇంకేమిటి?

ఆనాడే రమణికి ఒక ఉత్తరం రాసేను!

నాలో ఆశలురేపి వంచించావనీ....జీవి తంతో చెలగాట మాడావనీ....ఐనా నేనేం లెక్క చెయ్యననీ....అంతగా భరించలేకపోతే ఆత్మహత్య చేసుకుంటాననీ ... నువ్వు మాత్రం సుఖంగా బ్రతకమనీ....నా ఇష్టం వచ్చినట్లు తిట్లూ, దీవెనలూ, బెదిరింపులూ అన్నీ కలిపి రాసి కసి తీర్చుకున్నట్టుగా సంతృప్తి పడ్డాను.

ఆ ఉత్తరం తీసుకెళ్లిన నా విద్యార్థే జవాబు తెచ్చాడు. అదే ఈ ఉత్తరం. పిల్ల లను ఇలాంటి పనులకు వినియోగించకూడ దని నాకు తెలుసు. కాని ఆ ఆవేశంలో నా విచ క్షణా జ్ఞానాన్ని మింగేసింది.

ఆనాడు రమణి రాసిన ఈ ఉత్తరం.... నాకు కర్తవ్యా న్నుపదేశించింది. చక్కని గమ్యాన్ని నిర్ణయించింది. అందుకే—ఈ పదిహేను సంవత్సరాలుగా....దాన్నొక నిధి లాగా దాచుకున్నాను. సమయం చిక్కినప్పు డంతా చదువుకుంటున్నాను.

ఇప్పుడు....ఈ రైల్లో .... ఆ ఉత్త రాన్ని మరోసారి చదువుకున్నాను.

"అగ్గిపెట్టె ఉంటే ఓసారివ్వండి"— తోటి ప్రయాణీకుడు ఆజ్ఞాపిస్తున్నట్టుగా అభ్యర్థించాడు.

ఈ లోకానికొచ్చాను. అతనడిగి కోరిక తీర్చాను.

"ఏమిటండీ! ఏదో పరధ్యానంగా ఉన్న ట్టున్నారు"—ప్రశ్నావళి ప్రారంభించాడాయన తీరిగ్గా చుట్ట వెలిగించుకొని.

కొంతమంది పరిచితులతోనూ అపరి చితులతోనూ ఒకేలాగ మాటాడేయగలుగు తారు.

ఆయనతో సంభాషణ కొనసాగించే మానసిక ప్రశాంతి నాకు లేదు. అయిష్టంగా ఓ చూపు చూసి మౌనం వహించాను.

అతడూ బుద్ధిమంతుడిలాగే ఉన్నాడు. మరి పలకరించలేదు.

ఎంతకాదన్నా ఇంకా అరగంటకు పైగా ప్రయాణముంది నేను దిగవలసిన స్టేషను చేరడానికి.


మళ్లా గతం నా మనస్సును చుట్టేసింది.

ఆ రోజు....రమణి ఆ ఉత్తరం పంపిం చిన తరువాత ... కొన్నాళ్ళు చాలా బాధ పడ్డాను. చివరకు మనస్సు చిక్కబట్టు కున్నాను. కాలం గడుస్తూన్నకొద్దీ క్రమంగా అన్నీ ఒకొక్కటిగా మరిచిపోయాను. తరు వాత చదువు మీదికి ధ్యాస మళ్ళించి, స్వయం కృషితో విద్యార్హతలను పెంచుకుని, ఇప్పు డొక జూనియర్ కాలేజీలో లెక్చరరుగా— ఆ పల్లెకు కొన్ని వందల మైళ్ల దూరంలో భార్యాపిల్లలతో హాయిగా ఉంటున్నాను.


శ్రేష్ఠ

క్రౌన్ మరియు సన్ బ్రాండ్‌లు

సాటిలేని మేలిమి రకంయొక్క ఖ్యాతి చిహ్నములు



క్రౌన్ మరియు సన్ బ్రాండ్‌లు ఏభై సంవత్సరాల అనుభవం మరియు సాంకేతిక నైపుణ్యాన్ని ప్రతిబింబించే చిహ్నములు భారత దేశంలో వైతాళికులైన జీవన్‌లాల్‌వారి ప్రతిభను చాటే చిహ్నములు కూడా.

ఈ ప్రపంచమందు ఏ వస్తువునైననూ కొద్ది తక్కువ రకంగా, తక్కువ వెలకు విక్ర యించవచ్చు. వెలను మాత్రమే ముఖ్యంగా భావించువారు ఈ వలలో చిక్కుకొనెదరు. కాని తక్కువ రకం కొనుగోలుద్వారా కలుగు ఏమరుపాటు తక్కువ వెల కొనుగోలువలన లభించు సంతోషంకంటే దీర్ఘకాలముండును. — జాన్ రస్కిన్

ఇంటికి ఉపయోగపడే అల్యూమినియం,
స్టెయిన్‌లెస్‌స్టీల్
పాత్రలను తయారుచేయువారు
జీవన్‌లాల్ (1929) లిమిటెడ్
127, మింట్ స్ట్రీట్, పో. బా. నెం. 1389
మద్రాసు-600 001
కలకత్తా, మద్రాసు, బొంబాయి,
హైదరాబాద్, ఢిల్లీ, కొచ్చిన్.

ఆ ఊరు విడిచిన కొన్నాళ్ళవరకూ క్ర ఉత్తరాలు రాసేవాడు. ఈ మధ్యనే సు రొక సంవత్సరంగా మా మధ్య ఉత్త ప్రత్యుత్తరాలు లేవు.

ఇన్నాళ్ళ తరువాత—నిన్న—

రమణికి ప్రమాదంగా ఉన్నదనీ, చూ లంటున్నదనీ, వెంటనే బయల్దేరి రమ్మ కృష్ణనుండి టెలిగ్రాం.

దాని ఫలితమే ఈ ప్రయాణం.

రైలాగింది. నేను దిగవలసిన స్టేషనే స్టేషనునుండి బయటపడ్డాను.

అప్పటికీ యిప్పటికీ స్టేషన్లో పెద్దమార్పే లేదుగానీ బయటి వాతావరణంలో చాల మార్పొచ్చింది. పూర్వం పొలాలగట్ల వెంబడ వెళ్ళవలసిన ఆ పల్లెకు ఇప్పుడొక కంకర రోడ్డు తయారైంది. ఆరోడ్డుమీద ప్రయాణా నికి రిక్షాలు వెలిసాయి. స్టేషను కెదురుగా మర్రిచెట్టు క్రింద పూర్వముండే "డొక్కు టీ దుకాణం" ఇప్పుడు "డీలక్సు కాఫీ హోటలు" అనే బోర్డు పెట్టుకుంది. ఈ అభి వృద్ధిని పరిశీలించి ఆనందించే స్థితిలో లేను నేను.

కనిపించిన రిక్షాలో ఆ పల్లె చేరుకున్నాను. ఊళ్ళో నన్నెవరూ గుర్తుపట్టడం లేదు. అప్పుడు నాతో సన్నిహితంగా ఉన్నకొందరు మాత్రం అనుమానంగా ఎగాదిగా చూస్తున్నారు!

తిన్నగా నాయుడుగారిల్లు చేరుకున్నాను.

హాల్లో.... మంచం మీద.... రమణి.... ముద్దబంతి పువ్వులా లేదు. వాడిన గులాబీలా ఉంది. కృష్ణ....అతని భార్యకావచ్చు ఓ ఆడమనిషి....ఆమెకు సమీపంలో దిగాలుగా కూచున్నారు. కాస్తంత దూరంలో నౌకర్లు న్నారు బిక్క మొగాలేసుకుని.

నన్ను చూడగానే కృష్ణ కళ్ళలో నీళ్లు చిప్పిల్లాయి.

ఏ సంకోచమూ లేకుండా వెళ్ళి మంచం మీద....రమణి ప్రక్కనే కూచున్నాను. నేను కనిపించగానే....గాజుబారిన ఆమె కళ్ళలో కాంతి పుంజుకుంది. మనిషిలో కదలిక వచ్చింది. ఎంతో ప్రయత్నం మీద నాచేతి నందుకుని....మెల్లిగా పెదవులు విప్పింది.

"ఈకోరిక తీరకుండానే ఊపిరి ఆగిపోతుందేమో అని ఇంతదాకా భయపడ్డాను. మీరొచ్చారు. ఇప్పుడు నాకెంతో తృప్తిగా ఉంది. సారధిగారూ! బాగున్నారా?—"

సంతోషం, దుఃఖం, ఆశ నిరాశలు ఒక్కసారిగా ఉత్పన్నమయి, తనను తాను తమాయించుకుని పలికింది రమణి.

"బాగానే ఉన్నాను." — అన్నట్టు తలూపేను.

"పిల్లలు?"—అంత కష్టంలోనూ ఆమె పెదవుల మీద చిరునవ్వు.

"ఇద్దరు—మగపిల్లలు"—నా జవాబు.

"మీ శ్రీమతీ,....పిల్లలూ....రాలేదా?"-ఆమె కళ్లు హాలంతా వెదుకుతున్నాయి.

"లేదు, తేలేదు. వీలుపడలేదు."—

"పోనీలెండి. మీరైనా వచ్చారు. మీ రొచ్చారు. నాకంతే చాలు. అంతేచాలు"—ఆయాసంగా కళ్లుమూసుకుంది రమణి.

హాలంతా కలయ చూశాన్నేను. అక్కడ కృష్ణ, వాళ్ళవిడా తప్పితే....రమణికి నా అన దగ్గ మరెవరూ లేరు. మరి రమణికి యింత ప్రమాదంగా వున్నా కూడా వాళ్ళాయనా, అత్తమామలూ ఎవరూ రాలేదా?— తెలుసుకోకుండా వుండలేక పోయాను.

"కృష్ణా! మీ బావగారూ వాళ్లెవరూ...." అర్థోక్తిలో ఆగిపోయాను.

నా అభిప్రాయాన్ని కృష్ణ గమనించాడు.

"ఏ బావగారు మాస్టారూ?—ఎంత నచ్చ చెప్పినా రమణి పెళ్ళికి ఒప్పుకోలేదు. ఆ మనోవేదనతోనే కృశించి తనువు చాలించారు నాన్న. ఇప్పుడు రమణి...." మరినోట మాటరాలేదు కృష్ణకు.

"రమణి పెళ్ళి చేసుకోలేదా"—ఆశ్చర్యంగా అడిగాను. "ఎందుకని?"—

రమణి పెదవులమీద ఒక నిర్జీవమైన నవ్వు కనిపించింది.

"ఎందుకా? — ప్రేమించిన మిమ్మల్ని పొందలేక పోయినందుకు. మరొక వ్యక్తితో కాపురాన్ని నటిస్తూ .... అతన్ని వంచించి నన్ను నేను వంచించుకోలేనందుకు....సారధిగారూ? ఆడదాన్ని ఎవరూ ఏనాటికీ అర్థం చేసుకోలేరేమో! ....కూతురి జీవితం కొడిగట్టిన దీపమైపోయిందని బెంగతో ప్రాణాలు విడిచిపెట్టిన మా నాన్న....మా కులం కానందుకు....మా అంతస్థులేనందుకు....మీతో నా జీవితం ముడిపడటం తన గౌరవ ప్రతిష్టలకు భంగమని .... ఆనాడు .... తన ప్రాణాన్నే పణంగాపెట్టి నా జీవన వాహినికి ఆనకట్ట కట్టారు. ఈ విషయం తెలియనిమీరు....ఆ రోజు....మనం చివరిసారిగా కలుసుకున్న పుడు....గుర్తుందా సారధిగారూ! నామాటల అర్థం చేసుకొని నన్నొక వంచకిగా.... మోసగత్తెగా భావించారు—"

పూర్తిగా అలసిపోయింది రమణి. ఒక్క క్షణం ఆగింది. ఊపిరి పీల్చుకుని శక్తివంతా కూడ దీసుకుని ఒక్కొక్కమాటా నొక్కి పలుకుతూ మళ్ళా ప్రారంభించింది.

"మీ ఉత్తరంచూసి, మీరే అఘాయిత్యం చేసుకుంటారో—మీరేమైపోతారోనని- ఎంతో భయపడి పోయాను. అందుకే....మిమ్మల్ని మిగుల్చుకోవాలని.... పౌరుషపడి మీరు విల దొక్కుకోవాలనే ఉద్దేశంతోనే....మీ సమర్థతని రెచ్చగొడుతూ....ఆనాడుఅలా వుత్తరం రాశాను. ఆ వుత్తరం గుర్తుందా సారధిగారూ?—"

ఏదో భయంకరశక్తి నాగొంతు నులుము తున్నట్టుంది నాకు. నోటమాట రాలేదు. పదిహేనేళ్ళుగా పదిలంగా దాచుకున్న ఆ వుత్తరాన్నితీసి రమణిచేతిలో వుంచాను. దాన్ని చూడగానే....ఉత్సాహం....ఉద్వేగం ఉద్రేకం, ఒక్కసారిగా ఆవహించాయి ఆమెకు.

"ఇదే! ఇదే! ఈ ఉత్తరమే నా సారధిని నాకు మిగిల్చింది. నా ప్రేమనంతా కరిగించి నా సర్వస్వాన్ని అందులో కలిపి....ఆనాడు నా సారధికి నేను రాపిన ఉత్తరమిదే.... ఇదే!"

ఊగిపోతూ పలికి ఒక్కసారిగా నిరుచుక పడిపోయింది రమణి.

అంతే! ఆమూసిన కళ్ళుమరి తెరవలేదు.

బావురుమన్నారు కృష్ణా, అతని భార్యా.

దుఃఖభారంతో హృదయం బరువెక్కగా సారధి అనుకొన్నాడు "రమణీ....రమణీ.... చిన్నదానవైనా పెద్దగా నిరూపించుకొన్నావు. ఆవేశంలో నేను కొట్టుకుపోతే, ఆలోచనతో నువ్వు నిలబడ్డావు. నన్ను ప్రేమించావు. నన్ను పొందలేనని తెలుసుకొన్నప్పుడు నీ బాధ నీలోనే దాచుకొని నేను సుఖపడేందుకు మార్గాన్నే వెదికావు. అయినా .... నేను నాదారి చూసుకొన్నా....మన ప్రేమను చిరంజీవిగాచేసి....నువ్వు ఒంటరి జీవితం గడిపేశావు....రమణీ....నిజానికి నువ్వు మరణించ లేదు....నువ్వు చిరంజీవివయ్యావు....నేనే ....నేనే....నీలోని ఔన్నత్యాన్ని తెలుసుకోలేక .... నేనే మరణించాను .... జీవచ్ఛవాన్నయ్యాను...."

ధారగా కంటివెంట నీరు....సారధి శిలా ప్రతిమలా నిలబడి ఉన్నాడు. □